



"విష్ణు లోకంలో సప్త ఋషులాదిగా గల మునులందరూ స్తుతిస్తూండగా, శ్రీ మహాలక్ష్మి పాదాలొత్తగా, శంఖు, చక్రాలు చేతులలో అమరగా, శేషశాయిపై పవ్వళించి ఉన్నాడు ఆది మధ్యాంత రహితుడైన... శ్రీ మహా విష్ణువు".

"వేద మంత్ర ఘోషలో దిక్కులు పిక్కటిల్లుతున్నాయి".

"నారాయణ మంత్రోచ్చారణలో మునులందరూ తన్మయులయి పోయారు".

"నారాయణ... నారాయణ... తుంబుర నాదంతో పాటు నారదుని... గొంతు కంచు గంటలా వినపడింది ఒక్కసారిగా".

"ఆదివిష్ణువు పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి".

"ఓరగా లక్ష్మీదేవి వంక చూశాడు".

"ఆమె కూడా చిరునవ్వుతో భర్తకు సమాధానమిచ్చింది".

"నారాయణ... నారాయణ..."

"రా... నారదా... సాదరంగా పిలిచాడు లక్ష్మీ వల్లభుడు".

"వినయంగా, లక్ష్మీ, నారాయణలకు నమస్కరించాడు నారదుడు".

"కానీ... ఎందుకో నారదుని ముఖం చిన్నబోయి ఉంది".

"అది గమనించిన... ఆ దంపతులు ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు".

"ఏమయింది నారదా!"

"ఏమీ లేదు స్వామీ! మిమ్మల్ని... ఒక... ప్రశ్న అడుగుదామనీ.... నశిగాడు నారదుడు".

"దాందేముంది! అడుగు!"

"మరేం లేదు... నిరంతరమూ నారాయణ నామోచ్చారణ తప్ప అన్యమెరగనే... తారక నామమే. అన్నపానాదులుగా తలచానె... బాధగా అన్నాడు నారదుడు".

"అయితే... నిన్నెవరేమన్నారు?"

"నేను భక్తుడను కానా? నీ పాదసేవ, నామస్మరణలు తప్ప అన్యమెరుగనే... సంసారమనే సాగరంలో పడి ఈదలేక... నీ నామస్మరణమే దూరమవుతానేననే... భయంతో... ఆజన్మాంతం అస్ఖలిత బ్రహ్మచారిగా ఉన్నానే... అలాటి నాకన్నా మించిన భక్తుడున్నాడా! గద్గదంగా అడిగాడు నారదుడు".

"అని ఎవరన్నారు?"

"ఎవరో అనటమేమిటి?... భూలోకంలో... ఓ శూద్రుడున్నాడట.... అతని కులమ్మేదైనా... పరమ

భక్తుడట... ఏడేడు... పధ్నాలుగు లోకాలలో అతనిని మించిన భక్తుడే లేడట... ఆయన పేరు నామముచ్చరించగానే... మను వైకుంఠాన్నే వదిలి వెళ్ళిపోతావట... ఎవరి నోట విన్నా అదే మాట... అక్కసుగా అన్నాడు నారదుడు''.

''అయితే... ఒకసారి చూచి రాకపోయావా! నవ్వాడు నారాయణుడు''.

''ఆ... చూశాను... గంపెడు సంసారం... రెక్కాడితే గానీ డొక్కాడని.... ఆ సంసారికి ఒక్కక్షణం కూడా తీరిక ఉండదు. ఇక నిన్ను స్మరించి.... నీ నామకీర్తన చేయటానికి వీలెక్కడ... అటువంటి వాడు... నీ దాసుడిని... నాకంటె... అతనె గొప్ప భక్తుడా? కోపంతో ముక్కుపుటాలది రాయి నారదుమకి''.

''కలహ భోజనుడిస్థితి చూడగానే ఆదిలక్ష్మికి జాలేసింది. నిజమే! నారదుని మించిన భక్తుడెక్కడున్నాడు?...''

''ఇపుడేం చేద్దాం... నువ్వే చెప్పు! నారదా...''

''ఏం లేదు... అతని భక్తి ఏ పాటిదో తెలుసుకోవాలి...''

''అంతే... మీ ఇద్దరికీ పోటీ పెట్టమంటావా?''

''ఛీ... ఛీ... నాకు అతనితో పోటి ఏమిటి... ఛీత్కారించాడు నారదుడు''.

''అయితే ఓ పని చేయి... ఎవరు భక్తులో నిరూపిస్తాను. దృఢంగా అన్నాడు నారాయణుడు''.

''మీరేం చెబితే అది చేస్తాను...''

''సరే! ముందు నీ భక్తి పరీక్షిస్తాను...''

''అంటే... నేను భక్తుడను కానా!...గాద్గదికంగా అన్నాడు నారదుడు''.

''అలా ఎవరంటారు... కానీ ఓ చిన్న పరీక్ష... సరేనా!...''

''సరే...''



## సామంతా యాత్ర

ప్రపంచ ప్రసిద్ధ పాప్‌సింగర్, మోడల్ సామంతా ఫాక్స్ ఈ నెలలో మనదేశంలోని ఢిల్లీ, బొంబాయి, మద్రాసులో ప్రోగ్రామ్స్ ఇస్తోంది. ఆమెతో పాటు 30 మంది డాన్సర్స్ బృందం కూడా వెంటవస్తోంది.

''అయితే... ఒక చిన్న మూకుడిలో నిండుగా నూనె పోసుకుని, నా నామస్మరణ చేస్తూ, ఆగకుండా... భూలోకంలో ఆ శూద్రుని ఇంటిలోని దీపారాధనలో పోయాలి. ఒక్క చుక్క క్రింద పడకూడదు. నా నామస్మరణ ఆపకూడదు... సరేనా...''

''ఓస్... ఇంతేనా... తేలికగా అన్నాడు నారదుడు. ఇపుడతని ముఖం గర్వంతో, మబ్బు విడిచిన చంద్రునిలా ప్రకాశించింది''.

''నారాయణుడు తనలో తాను నవ్వుకున్నాడు అతని అల్ప సంతోషానికి''.

''వడిచే సమా...''

''మునులు మరోసారి ఒకరి ముఖం ఒకరు చూసుకున్నారు''.

''అయితే ఇపుడే బయలు దేరతాను... ఆశీర్వదించమని ఆది దంపతులకు నమస్కారించాడు నారదుడు''.

''విజయోస్తు... దీవించింది లక్ష్మీదేవి''.

''నవ్వులు చిందించాడు నారాయణుడు...''

★★ ★★ ★★

''చిన్న మట్టి మూకుడులో నిండుగా నూనె పోసుకుని... చేతిలోని తంబురని కండువాతో నడుమునకి బిగించి, నారాయణ నామస్మరణతో... దీక్షగా ముందుకు సాగాడు నారదుడు''.

''అడుగులో అడుగు వేసుకుంటూ... నూనె తొణకకుండా... నారాయణ... నారాయణ అంటూ ముందుకు సాగాడు నారదుడు''.

''అరమైలు దూరం నడిచాడు. ఇంకా రెండు ఫర్లాంగులన్నా ఉంది శూద్రుని ఇల్లు... దూరంగా దృష్టిసారించాడు...''

''అటూ ఇటూ నడుస్తూన్న మనుషులను తప్పించుకుంటూ అతి జాగ్రత్తగా నడుస్తూనే నారదుడు... కాలికి రాయి ఎదురు దెబ్బ తగలగా తూలి పడబోయి నిలదొక్కుకున్నాడు... త్రోటుపాటుతో నూనె మూకుడు వంక చూశాడు. నూనె ఒలకలేదు కానీ... అటూ ఇటూ తొణికింది''.

''అమ్మయ్య! తేలికగా నిట్టూర్చాడు నారదుడు''.

''ఈసారి అతి జాగ్రత్తగా రెండు చేతులతో మూకుడిని మరింత... పదిలంగా పట్టుకున్నాడు.''

''అడుగులో అడుగు వేసుకుంటూ అతి జాగ్రత్తగా నడవటం... ఆ మూకుడి మీదే దృష్టి నిలపటంతో... తనకి తెలియకుండానే హరినామ స్మరణ మరచిపోయాడు. ఇపుడతని ధ్యేయమల్లా... ఎలాగయినా... నూనె ఒలకకుండా... ఆ శూద్రుని ఇల్లు చేరటం... తద్వారా.. తనే గొప్ప... అని నిరూపించుకోవటం...''

''ఎలాగైతే నేం... ఆ గృహస్థు ఇంటికి చేరాడు''.


అయనను చూడగానే... ఆ యజమాని గంపెడు పిల్లలూ ఆయన చుట్టూ చేరారు... ఎక్కడ ఆ పిల్లలు తన మూకుడికి తగులుతారో... నూనె ఎక్కడ ఒలుకుతుందో... అని పిల్లలందర్నీ ఒక్కసారి కసురుకున్నాడు నారదుడు.

''పిల్లలు దూరంగా పారిపోయారు''.

''లోపల భగవన్నామస్మరణ చేసుకునే ఆ గృహస్థు... పూజా కార్యక్రమం పూర్తి చేసుకుని... పిల్లల హడావిడికి బయటకు వచ్చాడు''.

''నారదుని చూడగానే... భక్తితో సాష్టాంగ నమస్కారం చేయబోయాడు''.

''అయ్యయ్యో! ఉండవయ్యా! నూనె ఒలికి పోతుంది. కంగారుగా అన్నాడు నారదుడు''.



కు స్వామీ...''

నువ్వు చేసిన దీపారాధలో పోయాలి. దీన్ని వైకుంఠం నుంచీ తెచ్చాను... తెలుసా! గర్వంగా అన్నాడు నారదుడు''.

''వైకుంఠం నుంచే...? సంతోషంతో ఉప్పొంగి పోయాడా భక్తుడు. అతని కళ్ళు జ్యోతుల్లా మెరిశాయి. సాదరంగా నారదుని తన పూజా మందిరంలోకి తీసుకెళ్ళాడు''.

''వెలుగుతున్న ప్రమిదలో తను తెచ్చిన నూనె పోసి... వెనుతిరిగాడు నారాదుడు''.

''ఆగండి స్వామీ! ప్రసాదం తీసుకెళ్ళండి!''

''అబ్బబ్బె! వద్దు! వద్దు! కంగారుగా అన్నాడు నారదుడు ఏదో చెప్పబోయిన అతని మాట వినకుండా ఎవరో తరుముతున్నట్లుగా... దూసుకు పోయాడు''.

ఆ గృహస్థు... అలాగే నిలుచుండి పోయాడు''.

★★ ★★ ★★

''ఏం నారదా! నే చెప్పినది చేశావా?... వైకుంఠంలో అడుగుపెట్టిన నారాదుని అడిగాడు నారాయణుడు''.

''అక్షరాలా అలాగే చేశాను.. గర్వంగా అన్నాడు నారదుడు''.

''నిజంగా...''

''నిజంగానే... జ్యోతిలో నూనె పోశాను...''

''అంటే... అంతేనా నేను చెప్పింది...''

''మరి.. సందేహంగా అడిగాడు నారదుడు''.

''చూడు నారదా! నాకంటె గొప్ప వారెవరూ లేరనుకోవటం ఎంత మూఢత్వమో..''

''ఎపుడయినా... నా నామస్మరణ చేయకుండా వైకుంఠంలో అడుగుపెట్టావా? అతి చిన్న కార్యమైన ఆ పనినే నిర్వహించటానికి, నిరంతరం చేసే నా నామస్మరణ... అంటే నీకేవిధంగా అడ్డంరాని... నీ నోటితో ఉచ్చరించే... నామం కూడా నీపని గురించి మర్చి పోయావే... నీకు చెప్పిన పని తప్ప నీకేం గుర్తు లేదే..''

''గంపెడు సంసారాన్ని పోషించడానికి... పగలంతా శ్రమించి కూడా... తన విధి నిర్వహిస్తూనే... నా నామస్మరణ మరువక... భక్తితో నన్ను కొలిచే ఆ గృహస్థు గొప్ప భక్తుడా? లేక...''

''అతి చిన్న కార్యనిర్వహణలో సర్వం మరిచిన.. నువ్వు గొప్ప భక్తుడివా?..''

''నారదుని ముఖం.. సిగ్గుతో చిన్నబోయింది.''

''తన అహంకారంతో... గర్వంతో తానెంత అల్పుడుగా నిరూపించుకున్నాడు తల్చుకుని సిగ్గుతో తలవంచుకున్నాడు. గర్వ భంగం అయిన నారదుని చూచి...''

''లక్ష్మీ నారాయణులు ఒకరి ముఖం ఒకరు చూచుకున్నారు...''

''ఇంతకీ.. నారదా... ఎవరు గొప్ప!''


నవ్వాడు నారాయణుడు''

''ఇంక చాలు! అన్నట్లుగా, మందలింపుగా భర్త వంకచూసింది... మహాలక్ష్మి.''

# పగటి కలలు మంచివేనా?

పగటి కలలు మీ సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పడిన మార్గాల్లో ఒక మార్గంగా చెప్పవచ్చు అంటున్నారు 'ఒక్లా హోమ్ యూనివర్సిటీ హెల్త్ సైన్స్ సెంటర్‌కి చెందిన డాక్టర్ ఎడ్. బెక్హామ్.

'మనం సాధించలేని వాటిపై కలలు కనడం ద్వారా ఒక్కొక్కసారి ఎలా సాధించాలి అన్న మార్గం కూడా లభిస్తుంది' అంటున్నారు డాక్టర్ ఎడ్ బెక్హామ్.



కొన్ని సమస్యలపై రెండు మూడు రకాల కలలు గనడం ద్వారా ఆ సమస్యలలోనూ వాటికి సంబంధించిన వ్యక్తులతోనూ ఎలా 'డీల్' చేయాలో ముందుగా మనకు తెలుస్తుంది.

చిన్న పిల్లల మనస్తత్వ శాస్త్రవేత్త సైకాలజీ ప్రొఫెసర్ డాక్టర్ పోవల్ టౌప్సియంగ్ మరో ఆశ్చర్యకరమైన విషయాన్ని చెపుతున్నారు. 'టెలివిజన్ల ముందు వృధాగా కూర్చోవడం కన్నా పగటి కలలు కనడం అనేది పిల్లల్లో మానసిక వికాసానికి, క్రియేటివిటీకి దారి తీస్తుంది. ఇంట్లోనూ స్కూల్లోనూ వారి సమస్యలకు పరిష్కార మార్గాన్ని సులభంగా అన్వేషించడానికి తోడవుతుంది అంటున్నారు డాక్టర్ పోవల్ టౌప్సియంగ్.

నిరంతరం మానసిక ఒత్తిడులతో సతమతమయ్యే కుటుంబాల్లోని పిల్లలకు పగటి కలలు మానసిక ఒత్తిడిని తగ్గిస్తాయనీ, మరో ప్రపంచంలోకి తీసుకు వెళ్ళి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని వారికిస్తాయనీ డాక్టర్ టౌప్సియంగ్ పరిశోధనల్లో తేలింది.

పగటి కలలు ఎల్లవేళలా మంచివా అంటే కాదంటున్నారు.

మనం చెయ్యలేని పనులను అసాధ్యమైన పనులనూ చేసినట్టుగా కలలు గనడం, వాస్తవ దూరమైన కార్యాలను సాధించినట్లు కలలు గనడం మంచిది కాదంటున్నారు. మనం ఎన్నుకున్న పనులూ కార్యక్రమాలూ మానేసి వాటిన్నిటినీ మన ఇష్టం వచ్చినట్టు సాధించేసినట్టుగా బలవంతంగా కలలు కనడం మంచిది కాదని అంటున్నారు

కాబట్టి పగటి కలలను కూడా కాస్త వాస్తవానికి దగ్గరగా కంటే మంచిది.

— కిశోర్. జె.